తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
పేజీలు : 08
ఆదివారం
05 మే 2024



Follow :

# బండిది అభివృద్ధి కాదు అవినీతి

- ఐదేళ్లలో తీగల గుట్టపల్లి బ్రిడ్జి పూర్తి చేయలేని దద్దమ్మ సంజయ్
- గతంలో నన్ను ఆదరించిన మీరు.. ఈసారి ఆశీర్వదించండి
- ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ ను కోహినూర్ లా మార్చి చూపిస్తా
- కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నీరాజనం



**కరీంనగర్ బ్యూరో / చొప్పదండి , మే 04 (జనం సాక్షి)** ఐదేళ్ల పాటు ఎంపీగా ఉండి అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొని వేల కోట్లకు పడగలెత్తిన బండి సంజయ్ కి మరోసారి అవకాశమిచ్చి ఎంపీగా గెలిపిస్తే జరిగేది అభివృద్ధి కాదు అవినీతి అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర విమర్శిం చారు. చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి మండల కేంద్రం, రామడుగు మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యంలతో కలిసి ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. 2014లో ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు తన భార్య పుస్తెలమ్మి నామినేషన్ పత్రాలు కొనుగోలు చేశానని చెప్పిన బండి సంజయ్ నేడు వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యారో తెలపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ 13 కోట్లతో చేపట్టిన తీగల గుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయలేని దద్దమ్మ గా మిగిలారని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ తన వ్యక్తిగత అభివృద్ధి మినహా ప్రజా సంక్షేమం పట్టని పాపాత్ముడని, చదువుతోపాటు సంస్కారం లేని దౌర్భాగ్యుడని వ్యక్తం చేశారు. ఐదేళ్లలో వచ్చే 25 కోట్ల రూపాయల ఎంపీలాడ్స్ నిధులలో 20 కోట్ల రూపాయలను ముురగబెట్టి కరీంనగర్ ని అభివృద్ధికి ఆమడ దూరం చేసిన ఘనుడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత తన తండ్రి జగపతిరావు సేవాదృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను తన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కరీంనగర్ ప్రజలకు సేవ చేసుకుంటానని హామీ ఇచ్చారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటేసి తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. తొలుత చొప్పదండి మండల కేంద్రంలో పొన్నం ప్రభాకర్ రాజేంద్ర రావులకు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికాయి. చొప్పదండి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, భూమారెడ్డి కౌన్సిలర్లు కొట్టే అశోక్, పెరుమండ్ల మానస, గంగయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌడ్, రామడుగు మండలానికి చెందిన ఎంపీపీ జవ్వాది హరీష్, పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు, వైస్ ఎంపీపీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
# గడ్డం వంశికే మా మద్దతు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిల్చున్న గడ్డం వంశి కే మా మద్దతు అని పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ జాతీయ నాయకుడు నాయకులు కోండ్ర శంకర్ మాదిగ, కొత్త పెల్లి దుర్గా ప్రసాద్ మాదిగ, వేల్పుల మల్లేష్ మాదిగ అన్నారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని 17 స్థానాలలో పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం టి ఎం ఆర్పి ఎస్ ముందుండి పనిచేస్తుందని వారన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తో ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర ప్రతినిధులు సమావేశమైనా సందర్భంలో ఎంపీ ఎన్నికల అనంతరం మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీకి టి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఉంటుందని గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ మాదిగలను మోసానికి గురిచేసి ఒక మంత్రి పదవి కూడా ఇవ్వకుండా వంచన గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ కూడా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడతామని హామీ ఇచ్చి ఎస్సి ఉప కులాలను మోసం చేసినటువంటి బిజెపి పార్టీకి దళితులు తగిన రీతిలో ఓటుతో బుద్ధి చెప్పాలని వారు పేర్కొన్నారు. మళ్లీ ఎన్నికల సమయంలోనే వర్గీకరణ బిల్లును ప్రస్తావిస్తు ఓట్లు అడుగుతున్న బిజెపి పార్టీని టిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టి ఎం ఆర్ పి ఎస్ నాయకులు కోరారు. ఈ సమావేశంలో నాయకులు కన్నూరి బాపు కొయ్యల మొండి కొయ్యల బాబు అడ్డూరి లింగయ్య పల్లె రాజయ్య లింగయ్య పులి గంటి శంకర్ కొండ్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవబోతున్నారు : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ రాజ్**

**కమాన్‌పూర్, (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి దేశంలో అత్యధిక స్థానాలు గెలుపొంది, రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమని టిపిసిసి కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు శ్రీనివాస్ రాజ్ ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు నివాస గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సారధ్యంలో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ



భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర మేనిఫెస్టో 5 న్యాయాలను ప్రతి ఓటర్ కు చేర్చాలని పరిశీలకులు కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ధరలు నియంత్రణలో ఉంటాయని అన్నారు. బీజేపీ పార్టీ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యుల నెత్తిన మోయలేని భారం మోపుతూ వచ్చారణి ఆరోపించారు. అంతకు ముందు తన నివాసానికి వచ్చిన పరిశీలకుడికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు, కాంగ్రెస్ నాయకులు బూస తిరుపతి, చొప్పరి శేఖర్, దాసరి గట్టయ్య, అబ్బెంగుల కొమురయ్య పాల్గొన్నారు.

# అవకాశవాద వెన్నుపోటు కార్పొరేటర్లను ప్రజలు నిలదీయాలి

**కరీంనగర్ బ్యూరో, మే 04 (జనం సాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి పై కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీమంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫైర్ అయ్యారు. అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఓటర్లు గుర్తించాలని తెలిపారు. కరీంనగర్ లో పది మంది కార్పోరేటర్‌లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... అవకాశవాద రాజకీయాలు చేసే వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇప్పుడు కాంగ్రెస్ లో చేరిన వారంతా గతంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారేనని వారు పోయినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. కార్పొరేటర్ లను కాంగ్రెస్ కొనుగోలు చేసిందని ఆరోపించారు. అవకాశవాద రాజకీయాలు వెన్నుపోటు దారులను నిలదీయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఆరు మాసాల్లో దశదిశ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని, కానీ రేవంత్ రెడ్డి సీఎం



అయ్యాక నాది మోసం.. నేను మోసం మోస్తానని చెబుతున్నారని విమర్శించారు. అభివృద్ధి కావాలా విద్వంసం కోవాలా అని తాము ఓటర్లను కోరుతున్నామని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ విద్వంసం కోరుకునే పార్టీలని ఆరోపించారు. మతాలను రెచ్చగొట్టేలా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ మనోహరాబాద్ రైల్వే లైన్ ఈపడాది సిరిసిల్ల వరకు, వచ్చే ఏడాది చివరి వరకు కొత్తపల్లి వరకు పూర్తవుతుందని, రాబోయే రెండేళ్ళలో కరీంనగర్ ప్రజలు రైల్ లో హైదరాబాద్ కు వెళ్ళవచ్చని తెలిపారు. తనకు అవకాశం కల్పిస్తే కరీంనగర్ ను నైపుణ్యం గల విద్యా కేంద్రంగా మార్చుతానని స్పష్టం చేశారు. వినోద్ కుమార్, కరీంనగర్, మానకొండూరు, హుజరాబాద్ మీదుగా కాజీపేటకు రైల్వే లైన్ సర్వే చేయించామని వచ్చే ఐదేళ్లలో లైన్ పనులు కూడా చేపడతామని చెప్పారు. అభివృద్ధి కాంక్షించే పార్టీ బిఆర్ఎస్, విధ్వంసం కోరుకునే పార్టీలు కాంగ్రెస్ బిజెపిలని, ప్రజలు ఇప్పుడు అభివృద్ధి కావాలో విధ్వంసం కావాలో తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో మేయర్ వై సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణి హరిశంకర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీ.వి.రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనీల్ గౌడ్ పాల్గొన్నారు.

# భారతదేశంలో అత్యంత దద్దమ్మ ఎంపీ బండి సంజయ్

### చొప్పదండిలో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో మంత్రి పొన్నం, కాంగ్రెస్ అభ్యర్థి వేలిచాల రాజేందర్



**చొప్పదండి, మే4 (జనంసాక్షి) :** గత పది సంవత్సరాలుగా మోడీ ప్రధాని అంబానీ చేతుల్లో దేశాన్ని పెట్టి కీలుబొమ్మగా మారి అభివృద్ధి చేయలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. చొప్పదండి పట్టణంలో లోని తెలంగాణ చౌరస్తా వద్ద సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచెర్ల రాజేందర్ రావు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ , రాజేందర్ రావులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం రాముని పేరుతో చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని మేము హిందువులం కాద అని ప్రశ్నించారు. బండి సంజయ్ గెలిచిన ఐదు సంవత్సరాలు చొప్పదండి నియోజకవర్గం లో యొక్క అభివృద్ధి పనేనా చేశాడని ప్రశ్నించారు. బండి సంజయ్ తను పేదవాడిని అని చెప్పి గతంలో ఎంపీగా గెలిచి ఇప్పుడు ఎన్ని కోట్ల రూపాయలు ఎలా సంపాదించాడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమండ్ల మానస గంగయ్య పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి నాయకులు మునిగాల సుధాకర్ పురం రాజేశం నిజానపురం చందు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన హెరీమ్ ఓటింగ్



**ముత్తారం (జనంసాక్షి ) :** ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం వైకల్యం కలి గిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముత్తారం మండలంలో హెరీం ఓటింగ్ శనివారం రోజున ప్రారంభమైంది. మండలంలో అధికారులు హెరీం ఓటింగ్కు అవకాశం కల్పించారు. ఇందులో భాగంగాఎన్నికలు అధికారులు,హరిపురం, కేషన్ పల్లి, ముత్తారం గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి వద్ద కు వచ్చి హెరీం విజిట్ చేసి ఓటింగ్ చేయడం జరిగిందని ఈ ఓటింగ్ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు కే. శ్రీనివాస్,భారత్ రెడ్డి,రాజేంద్ర కుమార్,పోలీస్ అధికారి అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్,బి ఎల్ వో సరోజన తోపాటు తదితరులు పాల్గొన్నారు

### చిన్న బొంకూరులో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని ఎంపీపీ బాలాజీ రావు, పార్టీ శ్రేణుల ప్రచారం



**సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) :** బి ఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఉపాధి హామీ కూలీలను కోరారు. శనివారం మండలంలోని చిన్న బొంకూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలాజీ రావు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ ను గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలో కొప్పుల ఈశ్వర్ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని తిరిగి పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, పార్టీ మండల కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య, జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, యువ నేత పురం రమణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పకీర్ యాదవ్, తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు మన తాళ్లపల్లి మనోజ్ గౌడ్

### తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం




**సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) :** మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త బి ఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తన సేవ కార్యక్రమాల ద్వారా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూనే, నిరుపేద మహిళల వివాహాలకు తన ఫౌండేషన్ ద్వారా ఆడబిడ్డ కట్నంగా తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయాలు చేసుకుంటూ వస్తున్నారు. ఇకపోతే ఎండ తీవ్రత రోజురోజుకు పెరిగిపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నాడు. తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత తన సహకారాలను అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మరిన్ని సంక్షేమ పథకాలు
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే విజయరమణారావు



**సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) :** పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి, మంచరామి, కనుకుల గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సమావేశాలలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలే కాకుండా, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణను పార్లమెంటుకు పంపితే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ విడతల వారిగా అమలు చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేశారని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక రైతులకు ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వేసవికాలంలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మిను పాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, దన్నాయాక్ దామోదర్ రావు, చిలుక సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్ ,మూల సత్యం, కోడి కనకయ్య, గోస్కుల సదయ్య, ముద్దసాని సురేష్ రెడ్డి, అమర్, మాజీ సర్పంచ్ గుండా మురళి, చింతల ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పోల్ అంజయ్య, ఎంపిటిసి సభ్యురాలు మీసా లక్ష్మి సత్యనారాయణ, ఇల్లందు శ్రీనివాస్, బుచ్చిబాబు, ఉప్పు సంపత్ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

### కార్మికుల పెర్క్స్‌పై ఆదాయపు పన్ను యాజమాన్యమే చెల్లించాలి : జీడీకే.11వ ఇంక్లయిన్ గేట్‌మీటింగ్‌లో సీతారామయ్య



**గోదావరిఖని, మే 4, (జనంసాక్షి)**

దేశంలో జరుగుతున్న 18వ పార్లమెంట్ ఎన్నికల్లో ఏఐటియుసి బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం జిడికె. 11వ ఇంక్లయిన్‌లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పది సంవత్సరాలలో కార్మికులు పోరాడిన సాధించిన 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను..బడా పారిశ్రామిక సంస్థలకు అమ్మిందని, ప్రైవేట్ చేసిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం త్రిప్పి కొట్టెందుకు సిద్దంగా ఉంటూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి లో కార్మికుల కు సంబంధించిన పెర్క్స్ పై ఆదాయపు పన్ను ను యాజమాన్యం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గుర్తింపు పొందిన సంఘాలకు గుర్తింపు పత్రాలు ఇవ్వాలని కేంద్ర కార్మిక శాఖా యాజమాన్యంకు, రాష్ట్ర ప్రభుత్వంకు లేఖ రాసిన నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ గుర్తింపు పత్రాలు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. వెంటనే గుర్తింపు సంఘాలకు పత్రాలు ఇచ్చి కార్మికుల సమస్యల పరిష్కారానికి స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సింగరేణి కాలరీస్ మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, ఎం.సంపత్, ఎం.చక్రపాణి, మానాల శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, చెప్యాల భాస్కర్, గొడిశల నరేశ్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, ఆరెల్లి రాజేశ్వరరావు, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, వొన్నాల లక్ష్మి నారాయణ, తాళ్ళపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి

## పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



**యైటింక్లయిన్ కాలని మే 04 (జనంసాక్షి) :** కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కాలనిలోని 16,17వ డివిజన్‌లలో, వెంకట్రావుపల్లి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తూ మాట్లాడారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశా నుసారం 16 వ డివిజన్లో ఉదయం గడపగడపకు ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమె ంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని గెలిపించాలని కోరుతూ 16వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. వెంకట్రావుపల్లిలో రామగిరి మండల అధ్యక్షుడు మాషుక్ రబ్బానీ ఆధ్వర్యంలో గడగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థిని వంశీకృష్ణని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల కోడ్ అయిపోగానే మిగితా గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇందిరమ్మ పథకం కింద రూ.5లక్షలు అందజేస్తామని, ఆగస్టు 15లోగా రైతులకు 2లక్షల రూ.ల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. వేరు వేరుగా జరిగిన ఈ ప్రచారం కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, 16వ డివిజన్ క్లస్టర్ దేవనపల్లి చక్రపాణి, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, ఓదెలు, గన్ను శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, నాగేశ్వరరావు, రాజయ్య, ప్రభాకర్ చంద్రశేఖర్ రావు, జిల్లా కార్యదర్శి సల్లావుద్దీన్, షేక్‌మైనోద్దీన్, శనిగరం తిరుపతి, ఎస్కే. కరీంపాషా, ఎండీ ఆలీ మేరాజ్, అస్లాం, హాజీపాషా, ఖాదర్‌పాషా, షబ్బీర్‌పాషా, కండె నరేష్, శ్రీనివాస్, మారెల్లి వికాస్ రెడ్డి, మార్కరాజు, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి వార్డులో వారే ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 4 (జనంసాక్షి).** పార్ల మెంట్ ఎన్నికల గడువు దగ్గర పడు తున్న క్రమంలో కాంగ్రెస్,బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు బూతుల వారీగా వారి వారి వార్డుల్లోనే ప్రచారాలునిర్వహిస్తున్నారు.ఇంటింటికి వెళ్తూ ప్రచారాలు చేపడుతూ తమ పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు తమ గ్రామాల్లో,వార్డులోని నాయకులకు బూతులవారీగా బాధ్యతలను అప్పగిస్తూ గడపగడపకు ప్రచారం చేయాలని ఆయా పార్టీల అధిష్టానాలు ఆదేశాలు జారీ చేశారు.అదే క్రమంలో నాయకులు,కార్యకర్తలు ప్రచార పర్వంలో భాగంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తామని,ఇప్పటికే ఎంపీలుగా గెలిచిన వారు మన అవసరాల కోసం ఎన్ని నిధులు తెచ్చారో, ఆ రెండు పార్టీలు ఏమి చేశాయని,ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి అంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాలు నిర్వహిస్తుండగా, దేశంలో మరోసారి మోడీ అధికారంలోకి వచ్చేందుకు మీరందరూ పువ్వు గుర్తుకు ఓటేయాలని, తెలంగాణ రాష్ట్రము ముందుకు వెళ్లాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్నారు. ఇప్పటికే పోటీ చేస్తున్న అభ్యర్థులు స్వీట్ కార్నరు మీటింగులు,మార్నింగ్ వాకులలో ఓటర్లను కలుస్తూ, రాష్ట్ర,కేంద్ర స్థాయి నాయకులతో సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తుండగా ఓటర్లు మాత్రం ఎవరి వైపు ఉంటారో చూడాల్సిందే మరి.

## వడదెబ్బతో మృతి చెందిన రైతు రాజేశం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీఎంపీ పరామర్శ



**చొప్పదండి ,మే 4( జనం సాక్షి) :**చొప్పదండి మండలం రాగంపేట గ్రామములో వడదెబ్బతో మృతి చెందిన రైతు ఐతారవేణి రాజేశం కుటుంబ సభ్యులను ఎంపీ బండి సంజయ్ శనివారం పరామర్శించారు రాజేశం మృతి పట్ల సంజయ్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడి కొడుకు కూతురు వి ద్య కొరకు , కాలేజీ కొరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆర్న కొండ కు చెందిన భోగ లక్ష్మన్ భార్య, భోగ లత వడ దెబ్బకు మరణించగా వారి ఇంటికి వెళ్లి ఎంపీ పరామర్శించారు ఎంపీ వెంట సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మొగిలి సారయ్య, బత్తిని బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

# ఎండలను దృష్టిలో ఉంచుకుని ఓసీపీల్లో షిఫ్టు సమయాలు మార్చాలి

## గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు మేనేజర్‌కు వినతి



**యైటింక్లయిన్ కాలని మే 04 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు మొదటి షిష్టు సమయాన్ని , రెండవ షిష్టు సమాయాలను మార్చాలని గని మేనేజర్ రమేష్‌కు ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం ప్రాజెక్టు ఆవరణలో ఆయనను కలిసి ఎండలు ముందు ఎన్నడూ లేని విధంగా కోల్బెల్ట్ ఏరియాలో ఎండలు తీవ్రంగా మండిపోతున్నాయని, దీని కారణంగా ఓపెన్ కాస్ట్ గనులు, సిఎస్‌పి లలో పనిచేస్తున్న కార్మికులు ఎండవేడికి అస్వస్థత కి గురవుతున్నారని తెలిపారు. గతంలో ఏప్రిల్ నెల సమీపించగానే యాజమాన్యం ఎండలను దృష్టిలో ఉంచుకుని కార్మికులు అనారోగ్యానికి గురి కాకుండా డ్యూటీ టైమింగ్స్‌ని మార్చి మొదటి షిష్ట్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రెండవ షిష్టులో మధ్యాహ్నం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మార్చి కార్మికులు అస్వస్థతకు ప్రమాదానికి గురి కాకుండా పని వేళలు మారుస్తూ సర్క్యులర్ జారీ చేసి,ఎండలు తగ్గుముఖం పట్టేదాకా అమలు చేసేవారని తెలిపారు. కానీ ప్రస్తుతం యాజమాన్యానికి ఎండలను దృష్టిలో ఉంచుకొని టైమింగ్స్ మార్చాలని కోరినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. దీనివల్ల ఎవరికైనా ప్రాణాపాయం జరిగిన, అస్వస్థతకు గురై అనారోగ్యం పాలైన తర్వాత బాధపడవలసి ఉంటుందన్నారు. కాబట్టి యాజమాన్యం వెంటనే ఎండలు తగ్గే వరకు డ్యూటీ టైమింగ్స్ మార్చి అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ రోజునల్ల బ్యాడ్జీలతో ఓసీపీ-3 లో నిరసన తెలపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి షిష్టు సమయాలను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం అందజేసివారిలో ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజరత్నం, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, సహాయ కార్యదర్శి బీ.శాంసన్, బీ. అన్నారావు, ప్రాజెక్ట్ సెక్రటరీ ఎజ్జ రాజయ్య, మోటపలుకుల మహేందర్, నాయకులు సంపత్, మహమ్మద్ అలీ, కృష్ణ, రామయ్య, కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి ఉద్యోగ రంగాలను నిర్లక్ష్యం చేసిన మోడీ ప్రభుత్వం

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ



**కరీంనగర్ బ్యూరో, మే 04 (జనం సాక్షి) :** ఉపాధి, ఉద్యోగ విద్య, వైద్యం మొదలగు సామాజిక రంగాలను నిర్లక్ష్యం చేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు ఆసన్నమైనావని ఆచార్య కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. శనివారం రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ... కుబేర్లకు ధనురాశులు సమకూర్చుతూ దేశంలో 162 మంది బిలియనీర్స్ అవతరింపజేసిన కీర్తి మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని అభిప్రాయపడ్డారు.10శాతం జనాభా కూడా లేని ధనవంతులకు దేశ సంపదలో 72శాతం సమకూర్చిన ప్రధాని మోడీ ప్రతి వార్షిక సంవత్సర ఆదాయంలో కేవలం ఒక్క శాతం ప్రజలు ఉన్న ధనవంతులకు 25 శాతం ఆదాయం దక్కుతున్నా, దేశం వెలిగిపోతున్నదని, ప్రకాశిస్తున్నదని డంబాచారం చేయడం పేద ప్రజలను అగౌరవపరచడమేనని ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఎద్దేవా చేశారు. ఉప్పు మీద ,పప్పు మీద, నిత్యవసర వస్తువులు పెట్రోల్ డీజిల్ మీద వేసిన జీఎస్టి కారణంగా చిరు వ్యాపార వ్యవస్థలు అన్ని విధ్వంసంకు గురి అయినాయి. మోడీ పాలనలో అదానీ, అంబానీ వేదాంత మొదలగు ధనవంతులకే ప్రయోజనాలు జరిగే విదంగా మేలు చేస్తున్నారని ఆవేదన వెలుబుచ్చారు. సమాజ అభివృద్ధికి తోడ్పడే విద్య, వైద్య ఉపాధి ఉద్యోగ రంగాలను మోడీ పాలనలో నిర్వీర్యం చేయడం జరిగి ందని వేలాది డిగ్రీ కళాశాలల్లో 450 పైగా ప్రభుత్వ విశ్వవి ద్యాలయాలు గత పది సంవత్సరాల నుండి కేంద్రం ఒక్క చిల్లి గవ్వ కూడా చెల్లించకపోవడం వల్ల విద్యాసంస్థలు మూసివేతకు సిద్ధంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యాలయాలకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించి పట్టాలు పొందిన యువతి, యువకులకు ఉపాధి, ఉద్యోగాలు లభించని దేశాన్ని సంపన్న దేశంగా ఏవిధంగా అంటారని ప్రశ్నించారు. ప్రతి దశాబ్దానికి ఒకసారి జనాభా లెక్కలు చేసే విధానాన్ని కూడా మోడీ ప్రభుత్వం నిలిపివేసిందని దుయ్యబట్టారు. పేద వర్గాల యొక్క సామాజిక , ఆర్థిక స్థితిగతులను తెలియజేసే జనాభా లెక్కలు ఉద్దేశపూర్వకంగానే కుట్రపూరితంగానే మోడీ ప్రభుత్వం ఆపివేసిందని దానికి మోడీ సమాధానం చెప్పాలని కోరుతున్నామని జనగణన చేయని మోడీకి జనగణమన పాడే రోజులు దగ్గర పడ్డాయని మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ నీలం సంపత్ కుమార్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## రాణి రుద్రమా దేవిని వెంటనే అరెస్ట్ చేయాలి

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్



వీణవంక మే 4 (జనం సాక్షి) వీణవంక తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ మంత్రి పైన నిరాధారమైన వ్యక్తిగత పరువుకు బంగం వాటిల్లేలా చేసినటువంటి ఆరోపణలను ఖండిస్తూ సిరిసిల్ల బిజెపి కాంటెస్ట్ క్యాండిడేట్ రాణి రుద్రమ దేవి ని తక్షణమే అరెస్టు చేయాలని మం డల.కాంగ్రెస్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో వీణవంక ఎస్ఐ తోట తిరుపతి కి పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకు లు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధరమైన ఆరోపణలని చేసిన రాణి రుద్రమా దేవి తక్షణమే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బ హిరంగ క్షమాపణలు చెప్పాలని అదేవిధంగా రాణి రుద్రమ దేవిని అరెస్టు చేయాలనీ కాంగ్రెస్ నాయకులుఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్.నాయకులు గంగాడిరాజిరెడ్డి.చదువుజైపాల్ రెడ్డి.ఈదూనూరి పైడి కుమార్.మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి.జున్నుతుల అబిలాష్ రెడ్డి.ఎండీ అన్వర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ప్రిన్సిపాల్ హిమబిందుశర్మకు వినతీపత్రం



**గోదావరిఖని, మే 4, (జనంసాక్షి)** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందుకు సమస్యలు పరిష్కరించాలని,ప్రతి వార్డులో పేషెంట్ అటెండర్ కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేయాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు .ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలకు సంబంధించిన సమాచార పట్టిక ఏర్పాటు చేయాలని,రోగులకు అందుబాటులో ఆరోగ్యశ్రీ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవల సమాచారం తెలిపేందుకు మై హెల్ప్ యు కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.కిడ్నీ బాధితులకు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు.కిడ్నీ బాధితులకు ప్రత్యేక సౌకర్యాలు ఉండేలా చొరవ చూపాలన్నారు.వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.డాక్టర్ హిమ బిందుశర్మ స్పందించి త్వరలోనే వినతిపత్రంలో తెలిపిన సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.

## 13వ డివిజన్‌లో వంశీకృష్ణ గెలుపునకు కాంగ్రెస్ ప్రచారం



**గోదావరిఖని, మే 4, (జనంసాక్షి)** రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ ఆదే శాల మేరకు 13వ డివిజన్ విఠల్‌నగర్ లో పార్లమెంట్ ఎలక్షన్‌లో భాగంగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించడం కోసం 13వ డివిజన్ అధ్యక్షుడు కూకట్ల రామ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 13వ డివిజన్ జోన్ల క్లస్టర్ పెద్దెల్లి ప్రకాష్, క్లస్టర్ గుండేటి శంకర్‌తోపాటు, మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్‌యాదవ్,కాంగ్రెస్ మహిళనాయకులు, నాయకురాల్లు, కార్యకర్తలు శోభరాణి, మానస, రాధా, స్రవంతి గడపగడపకి ప్రచారం చేస్తూ ఐదు గ్యారంటీల పథకాల గురించి వివరిస్తూ గడ్డం వంశీ ఎంపీ భారీ మెజారిటీ గెలుపునకు ప్రచారం చేశారు.

## బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్



**ముత్తారం (జనం సాక్షి):** ముత్తారం మండలం ఖమ్మ ంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో శని వారం రోజు కాంగ్రెస్ పార్టీ ని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు.వారికి తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ సెల్వం బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికి పెరుగుతున్న ఆదరణ పెరిగిందని దానితోపాటు నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలతో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పార్ల మెంటు ఎన్నికల్లో ఎంపీగా శ్రీనివాస్ గెలుపు ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు చల్ల నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కొండపాక సత్య ప్రకాష్, కన్వీనర్ మల్కా మోహన్ రావు,కో కన్వీనర్ నాంపల్లి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ నాయకురాలు రాణీ రుద్రమదేవి మర్యాదగా మెదులుకోవాలి



**హుజూరాబాద్, మే 4 (జనం సాక్షి ) :**నిజాయితీ పరుడు, తెలంగాణ ఉద్యమ కారులు ప్రస్తుత మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ను స్థాయికి మించి విమర్శించడం రుద్రమదేవి కి తగదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మిదిదొడ్డి శ్రీనివాస్ అన్నారు. మహిళలను గౌరవించే తెలంగాణ లో నీలాంటి నీతి తక్కువ మాటలు మాట్లాడే మహిళా భాష తెలంగాణ సమాజానికి అంత మంచిది కాదు. రాణీ రుద్రమదేవి లాగా బెదిరించి వసూలు చేసే వ్యక్తి కాదు పొన్నం ప్రభాకర్ అన్న అని అన్నారు. సిరిసిల్ల లో %దీతీం% పార్టీకి పని చేసి కేటీఆర్ గెలిచేలా చేసిన రాణీ రుద్రమదేవి కి పొన్నం ను విమర్శించే స్తాయి లేదని, తెలంగాణ ఉద్యమ సమయం లో ప్రాణాలకు తెగించి కొట్లడిన నీతిమంతుని మీద అవినీతి ఆరోపణలు చెయ్యడం వల్ల రణిరుద్రమ పబ్లిసిటీ కోసం చేస్తున్న ప్రయత్నాలే తప్పా, ఆమెకి సమాజంలో తగిన గుర్తింపు లేదని అన్నారు. రాజకీయంగా పొన్నం ప్రభాకర్ అన్న ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తుల్లో ఈమె ఒకరని అన్నారు. ఈ కార్యమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మిదిదొడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణేష్, రాజేశం, కుమార్ తదితరలు పాల్గొన్నారు.

## మూతపడే సింగరేణి బీఎఫ్ఐఆర్ నుండి కాపాడిన ఘనత కాంగ్రెస్‌ది

### బీఆర్ఎస్..బీజేపీ సింగరేణి ప్రైవేటు చేయాలని చూసింది

### ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్



**గోదావరిఖని, మే 4, (జనంసాక్షి)** ఎన్నికల ప్రచారానికి వచ్చిన మాజీ ముఖ్య మంత్రి సింగరేణి కార్మికుల మీద కపట ప్రేమ చూపించి..కాంగ్రెస్ పార్టీ మీద అసత్య ఆరోపణలు చేశారని కార్మికులు వారి మాటలను నమ్మరని..ఎలాగైతే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కోల్‌బెల్ట్ వ్యాప్తంగా చిత్తుగా ఓడగొట్టారో అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడగొడతరాని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ అన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం సింగరేణి సొమ్ము 30 వేల కోట్లు వాడుకొని ఒక్క నూతన బొగ్గు బావి తేలేదని పేర్కొన్నారు.మొన్నటి వరకు బీజేపీతో అంటగాగి బీజేపీ ప్రభుత్వానికి అన్ని విషయాల్లో సహకరించి, (నొట్ల రద్దుకు, బీజేపీ బిల్లుకు, రైతు చట్టాలకు కూడా మద్దతు ఇచ్చి, ) 2015లో బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో బీఆర్ఎస్-బీజేపీకి మద్దతు తెలిపి సింగరేణి ప్రైవేటు పరంకావటానికి కారకులయ్యారని జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు.కెసిఆర్ హయంలోనే కోయాగుడెం ప్రవేటు వ్యక్తులకు ఇచ్చారని.కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా సింగరేణి అధికారులతో అనేకసార్లు సమీక్షలు నిర్వహించారని, కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే తాడిచెర్ల-2 కోసం కేంద్ర కోల్ సెక్రెటరీని కలిశారని , కార్మికుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భారత దేశంలో ఎక్కడ లేని విధంగా యాజమాన్యం, బ్యాంకర్లతో మాట్లాడి కోటి రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 35-40 వయోపరిమితి పెంపు అమలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభం వంటివి చేసిందని గుర్తు చేశారు. అలాగే నూతన బొగ్గు గనుల ఏర్పాటు, నూతన ఉద్యోగాల కల్పన, కార్మికుల సొంతింటి కల నెరవేర్చడం,పెర్క్ మీద ఐటీ రద్దు వంటి వాటిపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జనక్‌ప్రసాద్ కోరారు.

## ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీని ఓడించండి

### ప్రజా ఉద్యమాలలో ఉండే ప్రజాస్వామ్యవాదులను బలపరచండి..


### సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవీ చలపతిరావు



**గోదావరిఖని, మే 4, (జనంసాక్షి)** సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు.సమావేశానికి ముఖ్యవక్తగా హాజరైన సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు మాట్లాడుతూ దేశంలో 18వ సారి పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో మే 13న ఎన్నికలు జరగబోతున్నాయన్నారు.అత్యంత ప్రమాదకర పరిస్థితులలో జరుగుతున్న ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును బావి జీవితాలను నిర్ణయించు కోబోతున్నాయన్నారు.కేంద్రంలో మోడీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రజలు, రాష్ట్రాల హక్కులపై దాడులు తీవ్రమయ్యాయన్నారు.కార్మికులు, రైతాంగం, దళితులు, ట్రైబల్స్, మహిళలు, ప్రతిపక్షాలు, ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంటరీ సంస్థలు, మైనార్టీలు, ప్రత్యేకంగా ముస్లింలపై తీవ్రమైన దాడులు కొనసాగిస్తుందన్నారు.ఫాసిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసే ప్రమాదం ముంచుకొస్తుందన్నారు.వివిధ జాతులు, భాషలు, సంస్కృతులు, మతాలతో వైవిధ్యం గల మన దేశ చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో హిందూ బ్రాహ్మణీయ మత పునాదులను సంఘటిత పరుచుకుందన్నారు.అనేక ఫాసిస్టు దాడులను కొనసాగించిందన్నారు.ఈ దాడులకు చట్టబద్ధత కల్పించడానికి 2024 పార్లమెంటు ఎన్నికల్లో గెలుపుకి తీవ్రంగా ప్రయత్నిస్తుంది అన్నారు.హిట్లర్ వారసత్వంగా దేశంలో పాటిజాన్ని నెలకొల్పడానికి ఈ ఎన్నికలలో గెలుపుకి కుట్రలు కుతంత్రాలతో తన విషప్రచారాన్ని సాగిస్తుందన్నారు. దేశానికి ఫాసిస్టు ప్రమాదం పొంచి ఉందని అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని దాని భాగస్వామ్య పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని, ప్రజల కొరకు ప్రజా ఉద్యమంలో పాల్గొనే అభ్యర్థులకు మద్దతుని ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ, ఈ.నరేష్, ఏ వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, కే మల్లేష్, మేరగు చంద్రయ్య, ఎం.దుర్గయ్య, బతుకుల వి.సాంబయ్య, పీ.వెంకటస్వామి, దూలం సతీష్, ఈ.బాబు, ఎం .పద్మ, మాలెం తిరుపతి, జనగామ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకిఓటు వేసి జీవరెడ్డి ని ఎంపీ గా గెలిపించండి

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్ మే04 (జనంసాక్షి)** మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు శనివారం నాడు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసిన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాబట్టి ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉండే నాయకుడు జీవన్ రెడ్డి అని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు కృష్ణారావు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.అలాగే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ కిసాన్సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూద్రా శ్రీనివాసరెడ్డి సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో

### కాంగ్రెస్ పార్టీలో చేరిన చల్లూరు విశ్వబ్రాహ్మణ్ణులు



**వీణవంక మే 4 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన 20 విశ్వబ్రాహ్మణుల కుటుంబాలకు చెందిన విశ్వబ్రాహ్మణ లు విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు సింగాపురం లోని వారి నివాసంలో విశ్వబ్రాహ్మణు లను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సదరంగా పార్టీలోకి మహిళల కార్యకర్తలను ఆహ్వానించారు .అనంతరం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని.అలాగే విశ్వబ్రాహ్మణుల సమస్యలను తీర్చే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉందని.నిరుపేదలను గుర్తించి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను.అందించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడు ముందుంటారని.నిరుపేదలు ఎప్పుడు అధైర్య పడవద్దని.మీకు ఎల్లప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా మీకు అండగా కాంగ్రెస్ పార్టీ.తోపాటు మేము అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్ కుమార్.అతిధి డెవలపర్స్ అధినేత కోమ్మిడి రాకేష్ రెడ్డి. విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఊదారపు నరసింహ చారి.చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి.ఏలే మధుసూదన్.చల్లూర్ విశ్వకర్మ గ్రామ శాఖ అధ్యక్షుడు పరిపూర్ణ చారి. రామ్మూరి .శ్రీనివాస్.సదానందం.సాయి కృష్ణ. మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## భారీ వర్షాల కారణంగా ధాన్యం సేకరణ ముమ్మరం చేయాలి చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 4 (జనం సాక్షి)**రాగల మూడు రోజులలో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో ధాన్యం సేకరణ ముమ్మరం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీలో, రామేశ్వరపల్లి లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను, క్యాసంపల్లి లో ఓం సాయి వెంకటేశ్వర రైస్ మిల్లును, ఉగ్రవాయ్ లో గురు రాఘవవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేసి నిర్వాహకులకు, రైస్ మిల్లు యజమానులకు, లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు, రైతులకు పలు సూచనలు చేశారు.రైస్ మిల్లర్లు హమాలీలను ఎక్కువ పెట్టుకొని లారీ వచ్చిన వెంటనే అన్ లోడ్ చేసుకొని ట్రక్ షీట్ జారీచేయాలని కోరారు.అదేవిధంగా మిల్లు సామర్థ్యం మేరకు మరాడించిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని భారత ఆహార సంస్థకు నిర్దారిత సమయంలోగా చేరవేయాలని ఆదేశించారు.ధాన్యం రాసులు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లను కేంద్రాల నుండి తీసుకొని ధాన్యం కుప్పలపై కప్పాలని రైతులకు సూచించారు. రైతులకు వడదెబ్బ తగలకుండా నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఇదే రోజు గత ఏడాది యాసంగి తో పోలిస్తే రికార్డు స్థాయిలో ఒక లక్ష 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేశామని చంద్ర మోహన్ తెలిపారు. ఇప్పటి వరకు 325 కొనుగోలు కేంద్రాల ద్వారా 31,143 రైతుల నుండి సుమారు 387 కోట్ల విలువ గల 1,75,644 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 277 కోట్ల 64 లక్షలు రైతుల ఖాతాలో జమచేశామని, రైతులు కూడా సకాలంలో డబ్బులు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారని అదనపు కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో

### కాంగ్రెస్ పార్టీలో చేరిన చల్లూరు గ్రామ విశ్వబ్రాహ్మణ్ణులు



**వీణవంక మే 4 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని చల్లూరు గ్రామా నికి చెందిన 20 విశ్వబ్రాహ్మణుల కుటుంబాలకు చెందిన విశ్వబ్రాహ్మణ లు విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు సింగాపురం లోని వారి నివాసంలో విశ్వబ్రాహ్మణు లను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సదరంగా పార్టీలోకి మహిళల కార్యకర్తలను ఆహ్వానించారు. అనంతరం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని.అలాగే విశ్వబ్రాహ్మణుల సమస్యలను తీర్చే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉందని.నిరుపేదలను గుర్తించి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను.అందించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడు ముందుంటారని.నిరుపేదలు ఎప్పుడు అధైర్య పడవద్దని.మీకు ఎల్లప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా మీకు అండగా కాంగ్రెస్ పార్టీ.తో పాటు మేము అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్ కుమార్. కోమ్మిడి రాకేష్ రెడ్డి. విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఊదారపు నరసింహ చారి.చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి.ఏలే మధుసూదన్.చల్లూర్ విశ్వకర్మ గ్రామ శాఖ అధ్యక్షుడు పరిపూర్ణ చారి. రామ్మూర్తి.శ్రీనివాస్.సదానందం.సాయి కృష్ణ.మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు పై అవగాహన కార్యక్రమం



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలో సిద్ది పల్లి , బుర్రకాయ పల్లి, శాలపల్లి పెం చికలపేట్,నాగారం గ్రామ పంచా యతీ ల్లో శనివారం ఉపాధి హామీ కూలీ లకు మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళ హక్కులు , చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్యవివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, గృహింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కూలీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు ఒరాస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోఎంపీఓ శ్రీ.శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి వికాస్ కుమార్, సీనియర్ మేటు హరీష్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి ఒక్కరు మృతి



**ముత్తారం (జనంసాక్షి )**ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాజేశ్వరీ (25) పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. రాజేశ్వరీ గత కొన్ని నెలల నుండి కడుపు నొప్పితో బాధపడుతుండేదని, ఆర్థిక ఇబ్బందుల వలన హాస్పిటల్లో చూపించు కోలేదని, కడుపునొప్పి బాధ భ రించలేక శుక్రవారం రోజున సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ఈ మేరకు మృతురాలి తండ్రి ఇండ్ల సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

## సింగరేణి సీఎండీ ని కలిసిన కలవేన శ్రీకాంత్



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మం డలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరా బాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి సీఎండీ బలరాం నాయకులు కలిసి ఆశీర్వాదం తీసుకు న్నారు. సందర్భంగా సీఎండీ శ్రీకాంతును శాలువాతో సన్మానించారు. మరింత కష్టపడి పని చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తన జన్మదినాన్ని ఇంత గొప్ప హెూదాలో ఉన్న అధికారి ఆశీస్సులు అందిం చడం జీవితం లో మరచిపోలేని ఆనందాన్ని అందించిందని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాశం కొమరయ్య యాదవ్, పుట్ట రాజయ్య పాల్గొన్నారు.

## అబద్ధాల కాంగ్రెస్ కు ఓటు వేయకండి

### ఎమ్మెల్సీ రమణ



**(జనంసాక్షి) :** అబద్దాల కాంగ్రెస్ కు ఓటు వేయకండి అనిఎమ్మెల్సీ రమణ అనల్ మండలం లోని సాతారం, మోగిల్ పెట్ గ్రామల్లో ఎన్నికల ప్రచార భాగంగా ఆయన అన్నారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసి అధికారంలోనికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని వారు విమర్శించారు అట్లాంటి వారికి ఓటు వేయవద్దని మన బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తాజా మాజా సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చ చిన్నరాజం, మండల స్థాయి కార్యకర్తలు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఉపాధి హామీ కూలీలను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తారం (జనంసాక్షి )**ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉపాధి హామీ కూలీలను కలసి రాబోయే పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత మిగతా గ్యారంటీలు కూడా అమలు కాబోతున్నాయని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఉపాధి హామీ కూలీలకు రూ.400 వేతనం ఇవ్వబడునని, ఎన్నికల కోడ్ ముగియగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా ఒక లక్ష రూపాయల తోపాటు 25 లక్షల ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని అన్నారు. యువతి యువకులకు30 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, ముత్తారం సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా,ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్,ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు. దాసరి చంద్రమౌళి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తీగల సత్యనారాయణ రావు,కోటగిరి శ్రీనివాస్, రత్న రవీందర్, నాగరాజు,దేవుని సది,ఎండీ రజాక్, రత్న శంకర్, జిల్లెల్ల రాకేష్, కొలిపాక రవి, మంగలి రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 4 (జనం సాక్షి)**పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న ఉద్యోగులను అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండాఓటింగ్ ప్రక్రియ సజావుగా , సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జాగ్రత్త నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు చేశారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరపాలని అన్నారు. జిల్లాలో 4,546 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, పోలీస్ అధికారులు, ఉత్తర పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకొనుటకు వీలుగా ప్రతి నియోజక వర్గంలో ఒక ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జుక్కల్ నియోజక వర్గానికి సంబంధించి మద్నూర్ తహశీల్దార్ కార్యాలయంలో, ఎల్లారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో, కామారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి ఆర్డీ ఓ కార్యాలయంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 4,5 తేదీలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్,పొలిసు అధికారులు, 6,7 తేదీలలో ఇతర పోలింగ్ సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. మొత్తంగా శనివారం నుండి మంగళవారం వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ రావు, తహసీల్దార్ జనార్దన్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్నింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### గోపాల్ జి తివారి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 4 (జనం సాక్షి)**ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి ఆదేశించారు.శనివారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారితోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్ఓలనుఅధికారులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సప్తహాలో పల్లకి సేవ

**బోధన్, మే 4 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శనివారం శ్రీ రామ హనుమన్ మందిరం వద్ద నిర్వహిస్తున్న అఖండ హరి నామ సప్తాహలో భాగముగా ప్రతీ సంవ్సరము లాగానే ఈ సంవత్సరాము కుడా సప్తహ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేడు పాండు రంగని పల్లకి సేవ మంగళ హారతులతో ఊరేగింపు చేయడం జరిగింది.అదే విధముగా రేపు అన్నదాన కార్యక్రమము వుంటుందని నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బంటు గంగాధర్, గ్రామ పెద్దలు మొగులయ్య, లక్ష్మన్, దిగంబర్ గురుజీ, పీరజి ప్రసాద్ మహారాజ్, అశోక్, నాగ్ గొండ, శంకర్ రెడ్డి, భూమ్ గొండా తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఓటు హక్కు ఉపయోగించుకోవాలి

### స్వీప్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్



**గోదావరిఖని, మే 4, (జనంసాక్షి)** మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు ఉపయోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి.హెచ్.శ్రీ కాంత్ సింగరేణి కార్మికులకు అవగాహన కల్పించారు.స్వీప్ ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం ఉదయం ఆర్.జి.వన్ జిడికె.2 ఇంక్‌లైన్ గనిపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యత వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని అన్నారు.నీతిగా,నిజాయితీగా ఓటు వేస్తామని కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు విలువ తెలిసేలా పాటలు పాడి అలరించారు. ఈ తిరుపతి, ఐసిడిఎస్ స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి మృతి



**ముస్తాబాద్ మే 4 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలనికి చెందిన బండారి శేఖర్ ఎల్లారెడ్డి పేట్ మండల పరిధిలోని బండలింగం పల్లి, రామిరెడ్డి పల్లి గ్రామాల మధ్య శుక్రవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు.ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బండారి శేఖర్ (48)ముస్తాబాద్ మండల కేంద్రం లో సామిల్లు నిర్వహిస్తున్నాడు వ్యాపారం లో భాగంగా తన ధ్విచక్ర వాహనం పై ఎల్లారెడ్డి పెట్ మండలం బండలింగం పల్లి వచ్చాడు. తిరిగి వెళుతున్న క్రమంలో. బండలింగము పల్లి గ్రామ శివారులో. గంభీరావు పేట్ మండలం మల్లారెడ్డి పేటకు చెందిన స్వామి వస్తుండగా రెండు వాహనాలు ఎదురేదురుగా డికొనడం తో. శేఖర్ తలకు తీవ్ర గాయల తో అక్కడిక్కడే మృతి చెందాడు. స్వామి తీవ్ర గాయల పాలయ్యాడు క్షతగాత్రుని మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు మృతుడు శేఖర్ కు భార్య లత కుమారులు అభినయ్, బాబ్లు ఉన్నారు. బండారి శేఖర్ మృతి. దేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో చూసిన కేటీఆర్ బందర్ సత్తయ్యను పరామర్శించారు, ఆయన వెంట ఎంపీపీ శరత్ రావు, కల్వకుంట్ల గోపాలరావు, కొమ్ము బాలయ్య, ఎండి సర్వర్, రాసమడుగు సంతోష్ రావు, చుక్క రమేష్ రెడ్డి సుక్క రమేష్ రెడ్డి, ఎండి అన్వర్, ఉన్నారు

## తుర్కపల్లి లో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం





**ముస్తాబాద్ మే 4 (జనం సాక్షి)**కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ గెలుపు కొరకు తుర్కపల్లి గ్రామంలో ప్రతి గడప గడప తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచారంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ కాశోల్లా పద్మ దుర్గ ప్రసాద్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొడ్డదేవదాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగనూరి చందు, అంకని రంజిత్ ,నగునూరి దుర్గాప్రసాద్,జెల్ల భూమయ్య ,కర్రోళ్ల బాలయ్య, బోడెల్లి మల్లయ్య, రాజానర్సు, మల్లేష్, ప్రభుదాస్,బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కాశోల్లా సాయి ప్రసాద్,సోషల్ మీడియా వారియర్ ఏర్పుల సాయి తేజ మోహన్,తిరుపతి,శేఖర్, ప్రవీణ్ మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎంపిడిఓ కారు ఢీ కొన్న ద్విచక్ర వాహనం




**ముత్తారం (జనంసాక్షి )**ముత్తారం మండలం మైదంబండ గ్రామ శివారులోని ఓడేడ్, బేగంపేట ప్రధాన రహదారిపై ఎంపిడిఓ లలిత కారును ఓ ద్విచక్ర వాహనం శనివారం ఢీకొట్టింది. విధుల నిర్వహణలో భాగంగా ఎంపిడిఓ లలిత బేగంపేట నుంచి తన సొంత కారు టిఎస్ 30 డి 5519 లో వస్తుండగా, మైదంబండ గ్రామ సమీపంలో ఓ మూల మలుపు వద్ద రహదారిలో వారిపైకి టెంపరరీ రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఉన్న ద్విచక్ర వాహనం ఒక్కసారి వచ్చి కారు ముందు భాగంలో ఢీక కొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కానీ కారు, బైక్లల ముందు భాగాలు ధ్వంసం అ య్యాయి. ఈ సంఘటన సమయంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం.